RNI No. APTEL 2013/54348

సీమ వార్త

అనంతపురం జిల్లా / సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

మంగళవారం 19 -11-2024 పేజీలు : 8 వెల : 5/-

## గ్రంథాలయ వారోత్సవాల్లో...

# చిత్రలేఖనం పోటీలు



## ఉన్నది అమెరికా ఐనా...

# దేశ స్వగ్రామంలో సేవలు..!!



## కీర్తనలతో ప్రజల్లో...

# చైతన్యం నింపారు





# ఉన్నది అమెరికా ఐనా...











తగ్గ కుమారుడు అనిపించుకుంటున్నాడు, చిన్న వయసులోనే సమాజ సేవ చేయాలని, భారత దేశం లోని,ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకు న్నాడు, తన తాతల గ్రామమైన చల్లపల్లి ప్రభుత్వ అన్నత పాఠశాలలో చదువుతున్న 9,10 తరగతుల విద్యార్థులకు క్రికెట్,వాలీబాల్ కు సంబందించిన క్రీడా సామాగ్రిని,స్పోర్ట్స్ డ్రెస్,బూట్లు,బ్యాట్ లు, బాల్ లు,తదితర క్రీడా సామాగ్రి విద్యార్థులకు తన తాత భాస్కర్ రెడ్డి ద్వారా అందించారు, ప్రభుత్వ పాఠశాలనే ఎంచుకోవడానికి ముఖ్య కారణం,ఇందులో చదివే విద్యార్థులు పేదవారు అని,వీళ్ళందరు గ్రామీణ ప్రాంతాల వారే అని,వీరిలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసి,వీరి క్రీడా బలం ప్రపంచానికి చూపించాలనే దృక్పధంతో ఈ పాఠశాలను నథన్ రెడ్డి ఎంచుకున్నాడని,ప్రస్తుతం క్యాలిఫోర్నియ లో ఇంటర్ ద్వితియ సంవత్సరం చదువువున్న నథన్ రెడ్డి లక్ష్యం ఎంబిబియస్ చేసి,మంచి డాక్టర్ అవ్వాలని,తన జీవిత కాలం అంతా తన మాతృ భూమి అయిన భారతదేశంకు ఏదో ఒ రూపంలో సేవ చేయడమే అన్నారు భాస్కర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయునీలు మాట్లాడుతు చిన్న వయసులోనే ఇంత పెద్ద మనసు ఉన్న నథన్ రెడ్డి ఆశయాలు పెద్దవని,పేద విద్యార్థు లకు ఇన్ని రకాల క్రీడా సామాగ్రి,బట్టలు అందించడం అభినందించదగ్గ విషయమని, విదేశాల్లో చదువుకుంటు,తన పుడమి తల్లికి ఇలా సేవ చేయడం,ముఖ్యంగ చల్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ఈ క్రీడా సామాగ్రి అందించి,వారిని ప్రోత్సహించినందుకు పాఠశాల నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,నథన్ రెడ్డి,నవీన్ రెడ్డిలకు దీవెనలు ఇచ్చారు,తమకు స్పోర్ట్స్ డ్రెస్,పలు రకాల కిట్లు అందించి,తమకు ధైర్యమిచ్చి,క్రీడల్లో రాణించాలని మాలో స్ఫూర్తి నింపారని,నథన్ రెడ్డి,నవీన్ రెడ్డి లకు ఆల్ ద బెస్ట్ చెప్పి,వారు తల పెట్టిన ప్రతి కార్యం విజయవంతం అవ్వాలని కోరుకుం టు, క్రీడల్లో రాణించి,గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళి,తమ గ్రామానికి, పాఠశాలకు,తమ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకువస్తాం అని నవీన్ రెడ్డి,నథన్ రెడ్డి చిత్ర పటాల ముందు విజయ సంకేతం చూపిస్తు ధన్యవాదాలు నథన్ అన్న అంటు హర్షధ్వానాలు చేసారు విద్యార్థులు,ఈ కార్యక్రమంలో చల్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు...